



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
నవంబరు 24, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-





## ఏఐ దుర్వినియోగాన్ని అడ్డుకోవాల్సిందే

- ప్రపంచ దేశాలన్నీ కలిసి పటిష్టమైన చర్యలు తీసుకోవాలి
- క్లీన్ ఎనర్జీ వినియోగం మరింత పెరగాలి
- ప్రకృతి విపత్తులను కలిసికట్టుగా ఎదుర్కోవాలి
- పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి
- జీ20 సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

## ఐబొమ్మ రవిని వారం రోజుల్లో బెయిల్‌పై తీసుకొస్తా

- వైజాగ్ న్యాయవాది సలీం
- ఐబొమ్మ పైరసీ కేసులో అరెస్టయిన ఇమంది రవి
- కేసు వాదించేందుకు రంగంలోకి దిగిన వైజాగ్ సీనియర్ న్యాయవాది
- సికింద్రాబాద్‌లో సలీంతో భేటీ అయిన జాతీయ మానవ హక్కుల కమిటీ

2లో




## గ్యాస్ లీకై పేలుడు..

- మంటలు అంటుకుని మహిళ సజీవ దహనం
- కాపాడబోయిన తల్లిదండ్రులకు గాయాలు
- పుట్టింట్లో పూజల కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన వైనం
- రహ్మత్ నగర్ కమాన్ గల్లీలో ఘటన

## అడవిని విడిచిన ఆజాద్

- డీజీపీ ఎదుట లొంగిపోయిన కొయ్యడ సాంబయ్య
- దళసభ్యుడి నుంచి స్టేట్ కమిటీ సభ్యుడి వరకు ప్రస్థానం
- మూడు దశాబ్దాలుగా అజ్ఞాతవాసం.. డీకేఎస్‌జెడ్‌సీలో కీలకం
- ఆయన స్వస్థలం గోవిందరావుపేట మండలంలోని మొద్దులగూడెం





# సేవస్ఫూర్తికి సాయిబాబా ప్రతీక

- ఆయన బోధనలు కోట్ల మందికి మార్గదర్శకం
- ఇతరుల కోసం జీవించడం ఆధ్యాత్మికత సారాంశం
- సేవలోనే బాబా నిజమైన వారసత్వం: ఉపరాష్ట్రపతి
- శతజయంతి ఉత్సవాల్లో రాధాకృష్ణన్ పిలుపు

పుట్టపర్తి : ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సత్యసాయిబాబాను శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవలకు సజీవ ప్రతిరూపంగా అభివర్ణించారు. 'అందరినీ ప్రేమించు-అందరినీ సేవించు', 'ఎల్లప్పుడూ సహాయం చేయి-ఎవరికీ హాని చేయకు' వంటి బాబా సందేశాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో ఆదివారం జరిగిన సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రారంభంలో భారత మాతకు, సత్యసాయికి వందనాలు సమర్పించారు. ఈ వేదికపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ ఎన?.ఇంద్రసేనారెడ్డి, మంత్రి లోకేశ్, పలు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కలిసి పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. 1964-65 కాలంలో తమ కుటుంబానికి సాయిబాబా ఇచ్చిన ఆశీస్సులను ఉపరాష్ట్రపతి గుర్తుచేసుకున్నారు. తమిళం మాత్రమే తెలిసిన తన అత్తయ్య ఒంటరిగా పుట్టపర్తికి వచ్చి 15 రోజులు ఉండి బాబా ఆశీర్వాదం పొందడం ఆయన దైవసత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. "ఇతరుల కోసం జీవించడం ఆధ్యాత్మికత యొక్క అసలు పాఠం" అని ఒక తమిళ కవి చెప్పిన భావాన్ని ఉదహరించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు దేశవ్యాప్తంగా అందిస్తున్న సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉచిత విద్యను అందిస్తున్న సత్యసాయి విశ్వవిద్యాలయం, గ్రామీణ వైద్యసేవలు, ఉచిత గుండె శస్త్రచికిత్సలు, తాగునీటి ప్రాజెక్టులు, విపత్తుల్లో మానవసేమఇవి లక్షలాది మందికి వరంగా

(మిగతా 2వ పేజీలో)

# పంచాయతీ పోలింగ్‌కి కౌంట్‌డౌన్!

- 26న ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఎస్ఈసీ సిద్ధత
- సర్పంచ్, వార్డు రిజర్వేషన్లపై జిల్లాల గెజిట్లు పూర్తయ్యే దశలో
- ఈరోజే ఎస్ఈసీకి తుది రిపోర్ట్ చేరనున్న సూచనలు
- రిజర్వేషన్లతోనే ఎన్నికల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్: రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభ దశకు చేరుకుంది. స్థానిక సంస్థల పోలింగ్ నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లను వేగవంతం చేస్తోంది. ఈ నెల 26న అధికారిక ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడానికి ఎస్ఈసీ చివరి దశ పనులతో ముమ్మరంగా నిమగ్నమైందని సమాచారం. పోలింగ్ ప్రక్రియను కూడా అతి త్వరలోనే పూర్తిచేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామీణ స్థానిక సంస్థలకు జరగబోయే ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ప్రక్రియ జిల్లాల వారీగా వాస్తవానికి పూర్తయింది. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వార్డు సభ్యుల ?

(మిగతా 2వ పేజీలో)

## గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు



మౌలిక వసతుల కల్పనపై రాజీ పడొద్దు

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం మీర్‌ఖాన్‌పేటలో ఏర్పాట్ల పరిశీలన

రంగారెడ్డి జిల్లా: డిసెంబర్ 8, 9వ తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు హాజరు కాబోతున్నారని, అందువల్ల భద్రతా పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఆయన గ్లోబల్ సమ్మిట్ జరిగే కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట సందర్శించారు. మధ్యాహ్నం హెలీకాప్టర్‌లో పుట్టపర్తి నుంచి ఫ్యూచర్‌సిటీ చేరుకున్న ఆయన.. అక్కడి నుంచి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రదేశానికి చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.

## స్పీకర్ నోటీసుల గడువు పూర్తి

- కడియం సమాధానానికి అదనపు అవకాశం కోరినట్లు సమాచారం
- దానం నాగేందర్ కూడా గడువు కోరడంపై రాజకీయ వర్గాల్లో చర్చ
- స్పీకర్ నిర్ణయంపై ఇప్పుడు ఉత్కంఠ పెరిగింది
- నోటీసు గడువు ముగియడంతో తదుపరి చర్యలపై దృష్టి
- ఇద్దరు ఎమ్మెల్యేల భవిష్యత్తుపై ఊహాగానాలు



హైదరాబాద్: ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి మరియు దానం నాగేందర్‌కు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ పంపిన నోటీసులకు సంబంధించిన గడువు ఆదివారం ముగిసింది. అయితే ఈ సమయంలోపు ఇద్దరూ తమ వివరణను సమర్పించలేదు. ఈ నెల 21న

(మిగతా 2వ పేజీలో)

# ఎస్సీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ తొలగింపుపై సీజేఐ సూచన

- క్రీమీలేయర్‌ను తప్పిస్తేనే నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం
- రిజర్వేషన్లపై తుది నిర్ణయం పార్లమెంట్‌దే అని సీజేఐ స్పష్టం
- రిటైర్మెంట్ తర్వాత ఏ పదవీ చేపట్టనన్న బీఆర్ గవాయ్
- కొలీజియం వ్యవస్థకు గట్టి మద్దతు ప్రకటించిన సీజేఐ
- మహిళా జడ్జి నియామకం కాలేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం



న్యూఢిల్లీ: ఎస్సీ రిజర్వేషన్లలో ఆర్థికంగా బలమైన కుటుంబాలను (క్రీమీలేయర్) తప్పించాల్సిన అవసరం ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ అభిప్రాయపడ్డారు. ఒకసారి రిజర్వేషన్ ప్రయోజనం పొందిన కుటుంబాలు తరతరాలకు అదే ప్రయోజనాన్ని తీసుకుంటే అసలు లక్ష్యమే దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. "నిజంగా వెనుకబడినవారికే ఈ ఫలాలు చేరాలి" అని ఆయన స్పష్టం చేశారు. రిటైర్మెంట్ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తన సర్వీస్‌పై పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఎటువంటి పదవీ స్వీకరించనని వెల్లడించారు. కోర్టుల్లో పెండింగ్ కేసులు, తనపై జరిగిన బూటు విసిరిన ఘటన, రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పుపై వచ్చిన విమర్శలపై కూడా స్పందించారు.

### కొలీజియంకే పెద్ద మద్దతు

కొలీజియం వ్యవస్థ న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ఎంతో కీలకం అని జస్టిస్ గవాయ్ చెప్పారు. లోపాలు లేని వ్యవస్థ ఏదీ లేదని కానీ న్యాయమూర్తుల నియామకంలో కేంద్ర నిఘా సంస్థల నివేదికలు, ఎగ్జిక్యూటివ్ సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుంటామని

(మిగతా 2వ పేజీలో)

# అందెశ్రీ తెలంగాణ స్వరమూర్తి

ముఖ్యమంత్రి పాల్గొని, అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రంపై దశాబ్దం పాటు పాలించిన ప్రభుత్వమే కవుల గొంతును తగ్గించేందుకు కుట్రలు పన్నిందని, ఉద్యమాన్ని చెలరేగించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి కూడా సరైన గుర్తింపు ఇవ్వలేదని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తరాలు ఈ రచనలు తెలుసుకోకూడదనే ఉద్దేశంతో వాటిని అడ్డగించినట్టు వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణ ప్రజలు మోసపోవరని, అవసరమైనప్పుడు ఏకం అయ్యి గద్దెదించగల శక్తి ఈ సమాజానికి ఉందని చెప్పారు. గతంలో పెన్నులపై మన్ను వేయాలని ప్రయత్నిస్తే, ఆ పెన్నులే తిరుగుబాటుకు ఆయుధాలయ్యాయని గుర్తుచేశారు. చివరికి ప్రజలు అధికారాన్ని మార్చి ప్రజాప్రభుత్వాన్ని నిలబెట్టారని అన్నారు. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణలో దేశంలోనే ముందుండి పాలన చేసిన రాష్ట్రం తెలంగాణేనని, సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుందని వివరించారు. ఈ వర్గీకరణతో దళిత కులాల మధ్య ఉన్న పాత విభేదాలు ముగిసిపోయాయని, ఉన్నత చదువుల్లో అర్హత పొందని పలు కులాలు ఇప్పుడు వైద్య సీట్లను కూడా సాధిస్తున్నాయని చెప్పారు. ఇది ప్రజాప్రభుత్వం చేసిన కృషి ఫలితమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అందెశ్రీ స్మారకార్థం ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మించనున్నట్టు ప్రకటించారు. 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా గుర్తింపు పొందిన వెంటనే ప్రతి పాఠ్యపుస్తక తొలి పేజీలోనే అది ముద్రించబడుతోందని తెలిపారు. గద్దర్, అందెశ్రీ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అదనంగా, ఉద్యమంలో విశేష పాత్ర పోషించిన తొమ్మిది మంది కవులకు 300 గజాల ఇంటిస్థలం కేటాయించినట్టు తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీలో వీరికి



అందమైన ఇళ్ల నిర్మాణ బాధ్యతను మంత్రి దామోదర రాజనర్సింహకు అప్పగిస్తున్నామని చెప్పారు. మరోవైపు, వారికి ఒక్కో కుటుంబానికి ఒక కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, కళాకారులు అందెశ్రీ స్మరణగా పాటలు పాడి నివాళులు అర్పించారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్5లోగా కన్సల్టెంట్ ఎంపికపై ఉత్తమ్ ఆదేశాలు

**ఎన్‌డీఎస్ఏ సూచనలతో రిపేర్ పనులకు రూపకల్పన**

**ప్రాధాన్య ప్రాజెక్టులకు నిధుల లెక్కలు సమర్పించాలని సూచన**

**పర్యావరణ అనుమతులపై సుప్రీంకోర్టు తీర్పు గుర్తుచేసిన మంత్రి**



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునర్నిర్మాణానికి అవసరమైన డిజైన్ కన్సల్టెంట్ల ఎంపిక ప్రక్రియను డిసెంబర్ 5లోగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖాధికారులకు మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రిపేర్ పనులు చేపట్టాల్సిందిగా ఆయన స్పష్టం చేశారు. జలసౌధలో శనివారం జరిగిన శాఖ సమీక్ష సమావేశంలో ప్రసక్తి ప్రాజెక్టుల ఆయకట్టు వివరాలను సేకరించి సమగ్ర నివేదికగా సమర్పించాలని సూచించారు. అత్యవసర ప్రాజెక్టులను గడువులోగా ముగించడానికి అవసరమైన నిధుల లెక్కలను కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రకృతి అనుమతులు లేకుండా నిర్మించిన ప్రాజెక్టులకు తరువాత దశలో అనుమతులు ఇవ్వరాదని గత తీర్పును సవరించిన సుప్రీంకోర్టు తాజా నిర్ణయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. దాన్ని ఆధారంగా చేసుకొని పాలమూరు%-%రంగారెడ్డి, డిండి, సీతారామ ప్రాజెక్టులకు అనుమతులు తీసుకునేందుకు అవసరమైతే కోర్టులో పిటిషన్లు దాఖలు చేయాలని ఆదేశించారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. టీఏసీ ఆమోదం పొందిన మొడికుంటవాగు, చనాకా%-%కొరాటా డిస్ట్రిబ్యూటరీ సిస్టమ్, చిన్న కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులకు కేంద్ర పెట్టుబడి క్లియరెన్స్ తీసుకొని పీఎంకేఎస్‌వై కింద నిధుల కోసం దరఖాస్తు చేయాలని వెల్లడించారు. తుమ్మిడిహెట్టి బరాజ్ పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి, డీపీఆర్ తయారీ టెండర్లు ఇప్పటికే పిలిచినట్టు అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. ఖాళీ పోస్టులను బదిలీల ద్వారా భర్తీ చేయాలని, సింగూరు ప్రాజెక్ట్ రిపేర్ పనులను త్వరగా ముగించాలని సూచించారు. తదుపరి మంత్రివర్గ సమావేశానికి అవసరమైన అంశాల జాబితాను సిద్ధం చేయాలని అధికారులు ఆదేశాలు పొందారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ ద్వారా హుస్నాబాద్ రైతులకు శాశ్వతంగా నీరందించేలా కాల్వల తవ్వకం, భూసేకరణకు కావాల్సిన నిధులు త్వరలో విడుదల చేయనున్నట్టు మంత్రి ఉత్తమ్ సమీక్షలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# అడవులు వదిలి వెలుగులోకి రండి

**ఎలాంటి మార్గం ద్వారా వచ్చినా మీ రక్షణ బాధ్యత ప్రభుత్వదే: డీజీపీ**

**డీజీపీ ఎదుట 37 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగుబాటు**

**లొంగిపోయిన వారిపై ఉన్న 1.41 కోట్లు రివార్డు అందజేత**

**అజ్ఞాతంలో ఉన్న 59 మందికి కూడా లొంగిపోవాలని పోలీసుల సూచన**

హైదరాబాద్: 'ఇక అటవీ జీవితం మానేసి బహిరంగంగా ముందుకు రండి. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత. మీరు ఎలాంటి మార్గం ఎంచుకున్నా మీడియా, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బందిదేనిద్వారమైనా లొంగుబాటు కావచ్చు. మీపై ఎలాంటి వేధింపులు ఉండకుండా పూర్తిగా రక్షణ కల్పిస్తాం' అని డీజీపీ బి. శివధర్‌రెడ్డి మావోయిస్టులను కోరారు. సరెండర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సానుకూలంగా వ్యవహరిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా దీనికి స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారని తెలిపారు. భద్రాచలం-కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజనల్ కమిటీ కార్యదర్శి కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ సహా మొత్తం 37 మంది మావోయిస్టులు డీజీపీ ఎదుట ఆత్మసమర్పణ చేశారు. వీరిలో 25 మంది మహిళలు, 12 మంది పురుషులు ఉన్నారు. లొంగుబాటు సమయంలో ఒక ఏకే-47, రెండు ఎస్ఎల్ఆర్‌లు, నాలుగు .303 గన్స్, ఒక జీ-3 రైఫిల్‌తో పాటు వివిధ రకాల 346 బుందుగులను పోలీసులు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఇంటెలిజెన్స్ అదనపు డీజీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్ సుమతితో కలిసి డీజీపీ మాట్లాడారు. అంతర్గత విభేదాలు, అనారోగ్యం మరియు నిరంతర కూంబింగ్ ఆపరేషన్ల వల్ల ఒత్తిడి పెరగడంతోనే ఈ మావోయిస్టులు సరెండర్ అయ్యారని వివరించారు. లొంగిపోయిన వారిపై ప్రకటనలో ఉన్న మొత్త రివార్డు రూ. 1.41 కోట్లను డీడీ రూపంలో వారికి అందజేశారు. తెలంగాణకు చెందిన మావోయిస్టులకు పునరావాస సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందజేయడం ప్రభుత్వ విధానమని డీజీపీ స్పష్టం చేశారు. లొంగుబాటు చేసిన ప్రతి ఒక్కరికీ వెంటనే రూ.25 వేల చొప్పున సహాయం అందించామని



తెలిపారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 465 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట ఆత్మసమర్పణ చేశారని వెల్లడించారు. ఇంకా రాష్ట్రానికి చెందిన 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ తెలిపారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ నాయకులుముప్పాళ లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణేశ్, పసునూరి నరహరి ఉన్నారని వివరించారు. దండకారణ్య, తెలంగాణ, ఇతర రాష్ట్ర కమిటీలకు చెందిన పది మంది స్టేట్ స్థాయి నాయకుల వివరాలను కూడా వెల్లడిస్తూ, వారూ లొంగిపోవాలని సూచించారు. మావోయిస్టు నాయకుడు సాంబయ్య మాట్లాడుతూ, "ఈ రోజుల్లో పార్టీ పరిస్థితులు క్షీణించడం, ఆరోగ్య సమస్యలు తీవ్రం కావడం వల్లే బయటకు రావాల్సి వచ్చింది. పార్టీ అనుమతితోనే పోలీసుల ఎదుట లొంగిపోయాం" అన్నారు. ఇతర మావోయిస్టులూ అలానే ప్రజలతో కలిసి సాధారణ జీవితంలోకి రావాలని కోరారు. ప్రస్తుతం పార్టీకి నాయకత్వం వహిస్తున్నది ఎవరో తాము తెలియదని తెలిపారు.

# ప్రపంచ పురోగతికి మోదీ 4 మార్గదర్శకాలు

ఉందన్నారు. ఆఫ్రికా ఖండంలోని యువత నైపుణ్యాలను పెంపొందించేందుకు పెద్దస్థాయిలో ప్రత్యేక ప్రోగ్రామ్ చేపట్టాలని మోదీ ప్రతిపాదించారు. దక్షిణాఫ్రికాలో శనివారం ప్రారంభమైన జీ20 నేతల సమావేశంలో ప్రసంగించిన ఆయన, అభివృద్ధి అసమానతలు పెరుగుతున్న ప్రాంతాల్లో వనరుల కొరత, పర్యావరణ అసమతుల్యతలు గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా సమన్విత మానవతా దృక్పథం ప్రాచీన భారతీయ విలువల్లో భాగమైందని, అదే భావన ప్రపంచ అభివృద్ధిని సరైన దారిలో నడిపిస్తుందని చెప్పారు.

**సంప్రదాయ జ్ఞానాన్ని తరాల తరబడి నిలుపుదల చేయాలి**

"వేల సంవత్సరాలుగా పరీక్షించబడిన జీవన విధానాలను కాపాడుకోవడం అత్యంత ముఖ్యం. జీ20 వేదికగా వీటిని ఒకచోట సమీకరించి, ప్రపంచానికి అందుబాటులో ఉంచాలి. వాతావరణ పరిస్థితుల్లో వేగమైన మార్పులు, మనుషుల జీవన శైలిలో ఎదురవుతున్న అంతరాయాల నేపథ్యంలో ఇది అత్యవసరం" అని వివరించారు.

**ఆఫ్రికా కోసం నైపుణ్య ప్రోత్సాహ కార్యక్రమం**

ఆఫ్రికా ఖండం పురోగతి ప్రపంచ ఆర్థికవ్యవస్థకు కీలకమని మోదీ అన్నారు. వచ్చే పది సంవత్సరాలలో కనీసం



పది లక్షలమంది శిక్షణ పొందిన ట్రైనర్లను తయారు చేసే ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ప్రాజెక్టును జీ20 ముందుండి నడపాలని సూచించారు. ఈ ట్రైనర్లు లక్షలాది యువతకు నైపుణ్యాల శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను విస్తరించడం లక్ష్యం.

**అత్యవసర పరిస్థితుల కోసం అంతర్జాతీయ వైద్య బృందం**

ప్రకృతి విపత్తులు లేదా ఆరోగ్య అత్యవసరాల సందర్భంలో వెంటనే చర్యలు తీసుకునే గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్‌ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. జీ20 దేశాలకు చెందిన నిపుణ వైద్యులను ఈ బృందంలో చేర్చి, సమయం వచ్చినప్పుడు బాధిత దేశాలకు తక్షణ సేవలు అందించాలన్నారు.

**సింథటిక్ డ్రగ్స్-ఉగ్రవాద సంబంధం దేశాలపై దాడి**

ఫెంటానిల్ వంటి మాదక ద్రవ్యాలు ప్రపంచ ఆరోగ్యానికి పెను ప్రమాదమని, వీటి వెనుక ఉగ్రవాద నెట్వర్క్‌లు పనిచేస్తున్నాయని మోదీ హెచ్చరించారు. డ్రగ్స్%-%టెర్రర్ బంధాన్ని పూర్తిగా ధ్వంసం చేసేందుకు ఐక్య కార్యాచరణ అవసరమని చెప్పారు. నిధుల ప్రవాహాన్ని అడ్డుకోవడం, అక్రమ వ్యాపారాన్ని మూసివేయడం అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశాలు అని వెల్లడించారు.

**అరుదైన మూలకాలపై ప్రపంచ దృష్టి**

వాడేసిన ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటల్ ఉపకరణాల నుంచి అరుదైన మూలకాలను తిరిగి సేకరించేందుకు అర్బన్ మైనింగ్ వంటి ఆవిష్కరణలను ప్రోత్సహించాలి అని మోదీ సూచించారు. కొత్త బ్యాటరీలపై మాత్రమే ఆధారపడకుండా రీసైక్లింగ్ వ్యవస్థలను విస్తరించాలన్నారు.

**భారత్-ఆస్ట్రేలియా-కెనడా త్రైపాక్షిక సాంకేతిక భాగస్వామ్యం**

జోహన్నెస్‌బర్గ్‌లో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథనీ అల్బానీస్, కెనడా ప్రధాని కారీతో సమావేశమైన మోదీ, ఈ మూడు దేశాలు సాంకేతికత, ఇన్నోవేషన్ రంగాల్లో కలిసి పనిచేయాలని అంగీకరించాయని వెల్లడించారు.

## పంచాయతీ ఎన్నికలు రిజర్వేషన్లు 50% లోపే

తెలిపింది. అయితే 2019 తర్వాత కొత్తగా ఏర్పడిన గ్రామాల్లో జరిగే ఎన్నికలను మాత్రం మొదటి ఎన్నికలుగానే చూడాలని వివరించింది. సర్పంచ్ రిజర్వేషన్ బాధ్యతలను రెవెన్యూ డివిజనల్ అధికారులకు అప్పగిస్తూ పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి ఎన్శ్రీధర్ అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు.

## రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ గణాంకాలు అసత్యం: కేటీఆర్

ఇవే కాంగ్రెస్ చేస్తున్న అపప్రచారాన్ని వెలుగులోకి తెచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అప్పుల వడ్డీలకే ప్రభుత్వ ఆదాయం, కొత్త రుణాలన్నీ వినియోగమవుతున్నాయని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కాగ్ నేరుగా తిరస్కరించిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతీ సందర్భంలో "ప్రతి నెలా ఆరు నుంచి ఏడు వేల కోట్లు వడ్డీలకే వెళ్తున్నాయి" అని చెప్పడం పూర్తిగా తప్పు అని కేటీఆర్ మండిపడ్డారు. తాజా కాగ్ నివేదిక కాంగ్రెస్ నేతల ఈ తరహా వాదనలకు మరోసారి కఠినమైన సమాధానంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 2025 నుంచి అక్టోబర్ 2025 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిన మొత్తం వడ్డీ కేవలం రూ.16,529.88 కోట్లేనని కేటీఆర్ వివరించారు. ఇది నెలకు సగటున చూస్తే సుమారు రూ.2,361 కోట్లుగా వస్తుందని, కానీ ప్రభుత్వం మాత్రం వడ్డీల పేరుతో అతిశయోక్తులు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తోందని విమర్శించారు. పార్లమెంట్ ఇచ్చిన సమాచారం ప్రకారం బీఆర్ఎస్ దశాబ్దకాలంలో రూ.2.80 లక్షల కోట్ల రుణాలు తీసుకోగా, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 23 నెలల్లోనే దాదాపు రూ.2.30 లక్షల కోట్ల అప్పులను సమకూర్చిందని ఆయన తెలిపారు. ఇంత భారీ రుణభారం ఎవరి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతోందో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. వడ్డీల విషయం లో అబద్ధాలను చల్లి ప్రజల దృష్టిని మళ్లించే రేవంత్ ప్రభుత్వం కొత్తగా తీసుకుంటున్న ఈ రుణాలు అసలు ఎవరికి చేరుతున్నాయో స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ హితవు పలికారు.

## అందుకే కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తున్నాను : కడియం శ్రీహరి

**సమాధానం ఇచ్చేందుకు సమయం కోరినట్లు తెలిపిన కడియం శ్రీహరి**

**సభాపతి తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్న కడియం**

**ఉప ఎన్నికలు వస్తే కచ్చితంగా పోటీ చేస్తానని స్పష్టీకరణ**

తన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ నెల 23వ తేదీలోపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సభాపతి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన స్పందిస్తూ, తనకు నోటీసులు అందాయని తెలిపారు. అయితే, వివరణ ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని సభాపతిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. సభాపతి ఇచ్చిన గడువులోగా వివరణ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. సభాపతి తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికార పార్టీతో కలిసి పనిచేస్తున్నందునే స్టేషన్ ఘనపూర్‌కు పెద్ద ఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన వెల్లడించారు. తాను ఎవరికీ భయపడని వ్యక్తినని అన్నారు. ఒకవేళ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వస్తే తాను తిరిగి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తారనే నమ్మకం తనకు ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## కేసుల భారాన్ని తగ్గించటం నా తొలి లక్ష్యం

సత్వరం క్రమబద్ధీకరించాల్సిందే. అందుకోసం హైకోర్టులు, దిగువ కోర్టుల నుండి పూర్తి వివరాలు తెప్పిస్తా" అని ఆయన తెలిపారు. మధ్యవర్తిత్వం కేసుల తగ్గింపుకు అత్యుత్తమ మార్గమని జస్టిస్ సూర్యకాంత్ విశ్లేషించారు. వివాదాల పరిష్కారానికి ఈ విధానం ఎంతో సమర్థవంతంగా పని చేస్తుందని, కేసుల కుప్ప కరిగేందుకు ఇదే సరైన ఆయుధమని పేర్కొన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ కూడా మధ్యవర్తిత్వ ప్రాముఖ్యతను ప్రస్తావించిన విషయం గుర్తుచేశారు. దేశంలోని అనేక సంస్థలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థలు కూడా ఈ పద్ధతిపై ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు.ఢిల్లీలో భూ సంబంధిత ఇలాంటి కేసులు పెద్ద సంఖ్యలో ఉండగా, తాను ఇచ్చిన ఒక్క నిర్ణయంతోనే 1,200 కేసులు ఒకేసారి పరిష్కారమయ్యాయని ఆయన చెప్పారు. రాజ్యాంగ సంబంధిత విభేదాలు హైకోర్టుల్లో పేరుకుపోయిన సందర్భాల్లో, సుప్రీంకోర్టులో ప్రత్యేక రాజ్యాంగ ధర్మాసనాలను ఏర్పాటు చేసి వాటిని తీర్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. సోషల్ మీడియాలో న్యాయమూర్తులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న విమర్శల గురించి మాట్లాడుతూ "ఇలాంటి వ్యాఖ్యలు నాకు ఎలాంటి ప్రభావం చూపవు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి స్థానానికి చేరిన తర్వాత ఇలాంటి చిన్నపాటి విమర్శలను అస్సలు పట్టించుకోం. న్యాయసంబంధిత నిష్పక్షపాత విమర్శలను మాత్రం గౌరవిస్తాను" అని స్పష్టం చేశారు. దేశ రాజధానిలో కాలుష్యం తీవ్రమైనా, ప్రతిరోజూ ఉదయం నడక తప్పనిసరిగా చేస్తానని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. వాతావరణం ఎలా ఉన్నా దాదాపు గంటసేపు వాకింగ్ చేయడం తన అలవాటని చెప్పారు.

## ఐబొమ్మ రవి కేసులో కీలక మలుపు.. మరింత బిగుస్తున్న ఉచ్చు!

**ఐబొమ్మ రవి కేసు దర్యాప్తులో సీఐడీ అధికారులు ప్రవేశం**

**ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ల ప్రమోషన్ కోణంలో విచారణ**

**మూడో రోజు కస్టడీకి తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు**

**రవికి సహకరిస్తున్న వారి వివరాలపై పోలీసుల ఆరా**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఐబొమ్మ కేసులో దర్యాప్తు మరింత వేగవంతమైంది. ఈ కేసులోకి తాజాగా తెలంగాణ సీఐడీ అధికారులు ప్రవేశించారు. ఐబొమ్మ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ సైట్లను ప్రమోట్ చేసిన వ్యవహారంపై సీఐడీ దృష్టి సారించింది. ఇప్పటికే బెట్టింగ్ ప్రమోషన్ కేసులను దర్యాప్తు చేస్తున్న సీఐడీ, ఈ కేసులో కీలక సమాచారం రాబట్టేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో నిందితుడు రవికి సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను కోరింది. మరోవైపు సైబర్ క్రైమ్ పోలీసులు రవిని మూడో రోజు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇవాళ కూడా విచారణ కొనసాగనుంది. నిన్న దాదాపు ఆరు గంటల పాటు సాగిన విచారణలో పలు కీలక వివరాలను సేకరించినట్లు తెలుస్తోంది. ఐబొమ్మకు కొత్త సినిమాలను ఎవరు సరఫరా చేస్తున్నారు? అతనికి సహకరిస్తున్న ఏజెంట్లు ఎవరు? గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో రవికి ఉన్న సంబంధాలు ఏమిటి? అనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసుల విచారణ కొనసాగుతుండగా, ఇప్పుడు సీఐడీ కూడా రంగంలోకి దిగడంతో ఈ కేసులో మరిన్ని కొత్త విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. రెండు ఏజెన్సీల దర్యాప్తుతో రవికి సహకరించిన వారికి ఉచ్చు మరింత బిగుసుకున్నట్లయింది.







## మారుతి సగర ను అభినందించి సన్మానించిన రాష్ట్ర, గ్రేటర్ సగర సంఘం నాయకులు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : ఇండియన్ జర్నలిస్టు యూనియన్ కోశాధికారిగా నియమితులైన అస్కాని మారుతి సగర ను రాష్ట్ర సగర సంఘం, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం నాయకులు సన్మానించి అభినందించారు. సగర సంఘం రాష్ట్ర కార్యాలయం లో ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆద్వర్యంలో మారుతి సగర ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర గౌరవ సలహాదారులు కెపి రామ్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, చిలుక శ్రీనివాస్ సగర, దిండి శేఖర్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు బంగారు ఆంజనేయులు సగర, కానిగంటి శ్రీనివాస్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర,



## బిసి జేఏసీ కో చైర్మన్ గా నియమితులైన డా. ఉప్పరి శేఖర్ సగర నియామకం పట్ల హర్షం

### రాష్ట్ర సగర సంఘం కార్యవర్గ సమావేశం వ్యక్తం చేసిన నాయకులు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : గచ్చిబౌలి అంజయ్య నగర్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర నీ సన్మానించిన తెలంగాణ సగర సంఘం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి, సగర భగీరథ ట్రస్ట్ చైర్మన్ ఆస్కాని మారుతి సగర, గౌరవ సలహాదారులు కె.పి రామ్ సగర, ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, చిలుక శ్రీనివాస్ సగర, దిండి శేఖర్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శులు బంగారి ఆంజనేయులు సగర హాబంగారి ఆంజనేయులు సగర, కానిగంటి శ్రీనివాస్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు శ్రీ మోడల రవి సగర గార్లు పాల్గొన్నారు

## సైబరాబాద్‌లో వీకెండ్- స్పెషల్ డ్రంక్ డ్రైవ్424 మందిపై కేసులు



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 424 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 300 ద్విచక్ర వాహనదారులు, 18 ఆటోలు, 99 కార్లు, 7 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 361 మంది 35 mg/100 ml నుంచి 200 mg/100 ml మధ్య, 43 మంది 201 mg/100 ml నుంచి 300 mg/100 ml మధ్య, 20 మంది 301 mg/100 ml నుంచి 550 mg/100 ml మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత %–%2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది......(గత వారం) (17.11.2025%–%22.11.2025)లో మొత్తం 358 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 304 మందికి జరిమానా, 22 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 32 మందికి జరిమానా, జైలు శిక్ష విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.



## బీఎస్పీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా శంకరోల్ల సురేష్ ముదిరాజ్ నియామకం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బహుజన సమాజ్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ గా శంకరోల్ల సురేష్ ముదిరాజ్ నియామకం అయ్యారు. రంగారెడ్డి జిల్లా అద్యక్షులు దొడ్డి. శ్రీనివాస్ , జిల్లా ఇంచార్జీ.రవికుమార్ ముదిరాజ్ లు నియమించారు. ఈ సందర్భంగా సురేష్ ముదిరాజ్ మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి నాకు ఈ బాద్యత అప్పజెప్పినందుకు మాజి ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షురాలు మాయావతి, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాహీం శేఖర్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ బి. రవికుమార్ ముదిరాజ్, శేరిలింగంపల్లి అధ్యక్షుడు నాగరాజు లకు కృతజ్ఞతలు తెలిపాడు. తన పై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు: అందరి సలహాలు, సూచలు తీసుకుని పార్టీని బలోపేతంచేస్తానాని, వారి నమ్మకాన్ని నిలబెడతా నన్నారు. చందానగర్ డివిజన్ అధ్యక్షులు కే. శేఖర్, హఫీజ్ పేట్ అధ్యక్షురాలు వై లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాధవ్, చిన్న, శ్రీనివాస్, మాలకొండయ్యా, రాణి, సుశీల, చంద్రయ్య,, నరెందర్ రెడ్డి, కే.రమాదేవి, నరసమ్మ, నాణేశ్వరరావు, అన్నపూర్ణ, విజ యలక్ష్మి, బి. లక్ష్మణ్, పి.నాగమణి,.లీల, రమా, రామమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరి పుట్టినరోజువందల మందికి ప్రాణదానం

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

### కల్వకుర్తిలో మెగా రక్తదాన శిబిరం.. ముఖ్య అతిథిగా ఉప్పల వెంకటేష్





కల్వకుర్తి నవంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వేరోస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కేక్ కట్ చేసి పేద కుటుంబాలకు బెడ్‌షీట్స్‌ను, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోలీస్ అధికారి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉద్యోగానికి రాజీనామా చేసి పేదబిడ్డల, సమాజం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి వేలాది నిరుపేద పిల్లలను చదివించి నిలబెట్టిన ఆయన వంటి వ్యక్తులు సమాజంలో చాలా తక్కువ వ్యక్తులు ఉంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తిలో బీసీ సంఘాలు ఆందోళన

### జీవో నం.46 కాపీలు దహనం

### పాత పద్ధతి వద్దు కొత్త పద్ధతి ప్రకారం ఇవ్వండి

### బీసీలకు రిజర్వేషన్‌లో అన్యాయం: చెరుకు మణికంఠ రాష్ట్ర అధ్యక్షులు





కల్వకుర్తి, నవంబర్ 23 మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో జీవో నం.46 కి వ్యతిరేకంగా తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ సందర్భంగా బీసీ నాయకులు జీవో కాపీలను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి సమర్పించి అనంతరం వాటిని దహనం చేశారు.బీసీ నాయకుడు చెరుకు మణికంఠ మాట్లాడుతూ. ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పి ఇప్పుడు మాట తప్పిందని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీలతో అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రిజర్వేషన్లు బిక్ష కాదు% రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు. రిజర్వేషన్లు కల్పిస్తేనే బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో న్యాయం జరుగుతుంది.” అని మణికంఠ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తరతరాలుగా బీసీలను నమ్మబలికి ఓట్లు సాధించి, చివరికి ద్రోహం చేసిందని ఆరోపించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను తిరగనీయబోమని, బీసీలు ఏకతాటిపైకి వచ్చి పోరాటం కొనసాగిస్తామని నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మణికంఠ,కల్వకుర్తి పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు పెద్దయ్య యాదవ్,ఊర్కొండ మండల జేఏసీ చైర్మన్ మేకల శ్రీనివాసులు,బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు గణేష్,కల్వకుర్తి జేఏసీ నాయకులు కానుగుల జంగయ్య, చందు ముదిరాజ్, రాములు యాదవ్, యాదయ్య గౌడ్, రాజు, తిరుమలేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ, రంగారెడ్డి జిల్లా కమిటీ

### కొత్త నియామక పత్రాల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరిశంకర్ గౌడ్



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ రంగారెడ్డి జిల్లా కొత్త నియామకాలలో ఎంపికైన నాయకులు ఆదివారం ఉప్పల్ లో టిఆర్ పి కార్యలయంలో రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి సుధగాని హరిశంకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్, అలాగే ఇతర జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ..పార్టీ బలోపేతం, డిజిటల్ విస్తరణ, సోషల్ మీడియా శక్తివంతం, గ్రామ స్థాయి కార్యకలాపాల వేగవంతం వంటి కీలక అంశాలు మాట్లాడి టిఆర్ పి జిల్లాలో బలోపేతం చేయాలని అన్నారు. కొత్తగా పార్టీ పదవిలో నియమితులైన నాయకులకు పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజలతో అనుసంధానం, బాధ్యతలపై తీన్మార్ మల్లన్న స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు. నియామక పత్రాలు పొందిన నాయకులు, హోదాలు నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా బీమాగొని మహేష్ గౌడ్, మింగని నర్సింగ్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడుగా పొనుగోటి సందీప్, ఉపాధ్యక్షుడిగామద్దగుడెం జనార్దన్ ముదిరాజ్, అధికార ప్రతినిధిలుగా బొంగు వెంకటేష్ గౌడ్, సబ్బరి గారి రాజు, సహాయక కార్యదర్శు లుగా శాగంటి శ్రీనివాస్, నారబత్తుల లింగాచారి, అలే వీరభద్రయ్య, మీడియా ఇన్చార్జిగా తేళ్ల ప్రశాంత్, మహిళా నాయకురాలు:రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా బండారు విజయలక్ష్మి, రంగారెడ్డి జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి, కార్యదర్శిగా దాస్యం మౌనిక, రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు వనుము పద్మ, నియామక పత్రాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి ప్రశాంత్, వినయ, కొమురయ్య, డానీ, టిఆర్ పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో తెలంగాణ ఆడపడుచులు

### -మహేశ్వరంలో ప్రతీ ఆడబిడ్డకు “సారె’ పెట్టి గౌరవిస్తాం

### గ్లోబల్ సమ్మిట్ పనులను సీఎంతో కలిసి పరిశీలించిన లక్ష్మారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 : రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆడపడుచులకు ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేశారు. రాష్ట్రప్రభుత్వం మహిళా ఉన్నతి– తెలంగాణ ప్రగతి %–% ఇందిరా మహిళా శక్తి నినాదంతో స్వయం సహాయ బృందాలకు, తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు చీరెలు పంపిణీ చేస్తోంది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి శ్రీధర్ బాబు ఇవాళ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ప్రతీ ఆడబిడ్డకు సారె పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం భావిస్తుందన్నారు. కోటి మంది మహిళలకు డిసెంబర్ 9లోగా పంపిణీ చేస్తామన్నారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో మహేశ్వరం, కందుకూరు మండలాల్లో మహిళలకు అత్యధిక స్థానాలు కేటాయించినట్లు కేఎల్ఆర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే అభ్యర్థుల విజయానికి నాంది పలుకుతాయని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు.భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8/9తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్ నిర్వాహణ పనుల పరిశీలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి కె ఎల్ ఆర్ పరిశీలించారు.

## వివాహంలో రంజిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన సిహెచ్ యాదయ్య



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 : చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జాన్వాడ శంకర్ పల్లి ఎక్స్ రోడ్ జరిగిన వివాహా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని అ వివాహంలో మర్యాదపూర్వకంగా కలిసి మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ నాకోసం ఎంపీ ఎలక్షన్లో పనిచేసిన మీ సేవలను ఎప్పటికీ నేను మర్చిపోను అని ముఖ్యంగా నాకోసం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెఎల్ఆర్ కృషి చేసినందుకు అభినందనలు తెలియజేశారు



## ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజార్,

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంయుక్తన్గా “గాంధీ శిల్ప బజార్” హస్తకళా ఉత్సవం నిర్వహిస్తున్నారు. తోలు బొమ్మలు, ఇమిటేషన్ జ్యువలరీ, జారీ జర్దోసి, ఎంబ్రాయిడరీ, టటింగ్ లేస్,బాబిన్ లేస్, టై మరియు డై , కొండపల్లి బొమ్మలు, హ్యాండ్ బాగ్స్ , మరిఎన్నో హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. ఆదివారం శ్రీ చంద్ర కళా నిలయం గురువర్యులు శ్రీ సంతోష్ పెరుమాండ్ల శశిహాయ్ బృందం చే పేరిణి లాస్యం అంశాలను ప్రదర్శించారు. పుష్పాంజలి, వినాయక గద్యం, సంధ్య తాండవం, బ్రహ్మ గద్య, శబ్ద పల్లవి, వాణి గణపతిమ్, రామదాసు కీర్తన, గణపతి దేవరం అంశాలను శ్రీవల్లి, ప్రజ్ఞ, శ్రీవాణి, సింధూశ్రీ, నక్షత్ర, త్రివేణి, కృతి, ప్రవస్తి, మనోజ్ఞ, రమ్య శ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## బోర్నపెల్లిలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని బోర్నపెల్లిలో కొలువైన పురాతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ వేద మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. గ్రామస్థులంతా కలసి తీసుకున్న ఈ శుభ నిర్ణయానికి అనుగుణంగా, ఆలయ పునర్నిర్మాణ పనులకు అధికారికంగా భూమి పూజ నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వేదపండితులు ముఖ్య అతిథులుగా హాజరై, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ముందుగా, గ్రామ ప్రజలు, ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పురాతన ఆలయాన్ని అత్యంత శోభాయామానంగా ఆగమ శాస్త్రాల ప్రకారం పునర్మించడానికి గ్రామస్తులు, గ్రామ పెద్దలు. చిన్నమనేని వరద రాజేశ్వరరావు, కోల శ్రీనివాస్, మల్యాల జలపతి రెడ్డి, రాగుల స్వామి, రాగులు సత్యం, ఉప్పు లక్ష్మణ్, బాపురపు వెంకటేష్, కోడిపెల్లి అంజనేయులు, మల్యాల మల్లారెడ్డి, క్యాస గంగాధర్, కొత్త మల్లారెడ్డి, కొత్త సత్యం, జింక నరసయ్య, సిరిసిల్ల కర్ణాకర్, జింక సుమన్, కొత్త తేజ, గుర్రం రాజేశం గౌడ్, మూల మహేష్, గొల్లపెల్లి జగన్, తుకారాం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఎల్లంపల్లికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక..

### ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్నీ పరామర్శించడానికి కదిలి వస్తున్న ఎమ్మార్పీఎస్ దండు



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 : షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని సోమవారం ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సందర్శించనున్నారు. ఇటీవలే కుల దృహంకార హత్యకు గురైన ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళితుడు ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆయన వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ తెలిపారు. కుల దృహంకార హత్యకు గురై అసువులు బాసిన ఎర్ర రాజశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పూర్తిస్థాయి న్యాయం జరిగి అదే విధంగా అంతకులకు కఠిన శిక్ష పడేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కార్యాచరణలో భాగంగా గ్రామాన్ని సందర్శించి ఎర్ర రాజశేఖర్ భార్య వాణి అదేవిధంగా తండ్రి మల్లేష్ తదితరు కుటుంబ సభ్యులను ఆయన స్వయంగా పరామర్శిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ హత్య కేసులో పోలీసులు ఎనిమిది మందిని అరెస్టు చేసి జైలుకు పంపారు. కేసు విచారణ కొనసాగుతోంది. ఎస్సీ ఎస్టీ కమిషన్ కూడా తీర రాజశేఖర్ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా నాలుగు లక్షల 12 వేల రూపాయల చెక్కును అందజేసింది. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబ ఖర్చుల నిమిత్తం తన సొంతంగా 50వేల రూపాయలు అందజేశారు. ఇంకా ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున రాజశేఖర్ కుటుంబానికి అండగా నిలిచాయి. ఈ నేపథ్యంలో మందకృష్ణ మాదిగ రాక సందర్భంగా మరోసారి ఎల్లంపల్లి గ్రామం వార్తల్లో నిలుస్తుంది. ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ దండు ఎల్లంపల్లి గ్రామానికి కదిలి వస్తుంది





## శ్రీ శ్రీ పుట్టపర్తి సాయిబాబా శత జయంత వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 23

చౌటుప్పల్ మున్సిపాలిటీ బస్టాండ్ లోని శ్రీ పుట్టపర్తి సాయిబాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ విచ్చేసి శ్రీ పుట్టపర్తి సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి శతజయంతి ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం భక్తుల శ్రీశైలం చేతుల మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సాయిబాబా భక్తులు మంచి కంటి భాస్కర్ గుప్తా,బిఎస్ఎన్ఎల్ మూర్తి, గజ్జల భాస్కర్,గుంటూరు ఆంజనేయ చారి,మధుసూదన్ రెడ్డి,మంచాల ఎల్లయ్య, శివమణి బాలరాజ్,ఉప్పల కృష్ణ,డి శ్రీదేవి,ఏ వినోద,పుట్టపర్తి సాయిబాబా,భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## తదియ పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23

ఆదివారం (భానువాసరే) మార్గశిర మాసం శుక్ల పక్షం తదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, ఎల్లమెల్లి సత్యనారాయణ, బాలే వెంకటేశ్వర్లు, మదన్, మురళి- లక్ష్మి, నారయణ, రాజశేఖర్- సౌజన్య, గట్ల రాం ప్రసాద్, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఆటల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి..

### ప్రతి విద్యార్థికి చదువుతోపాటు శారీరక దృఢత్వం మానసిక దృఢత్వం చాలా ముఖ్యం

### రాష్ట్ర స్థాయి కోకో క్రీడల ప్రారంభోత్సవంలో రాజ్ గోపాల్ రెడ్డి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 23

చౌటుప్పల్ మండలం గ్రామం పంతంగి లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల క్రీడా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి కోకో క్రీడలను ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల కోకో క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు.. ప్రస్తుత సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాంకుల వేటలో పిల్లలపై విపరీతమైన మానసిక ఒత్తిడి తీసుకొస్తున్నారని క్రీడల విషయంలో అప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని ర్యాంకుల కోసమే కాకుండా క్రీడల్లో రాణించే విధంగా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని సూచించారు.వయసు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని తద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు.తద్వారా అనారోగ్యానికి గురికాకుండా మనల్ని మనమే కాపాడుకోవచ్చని తెలిపారు.కోకో క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారునికి అభినందనలు తెలిపారు.పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రిపూట క్రీడల నిర్వహణకు విద్యుత్ దీపాల అవసరం ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు..

# సూచీల్లో స్వింగ్! అయినా లాభాలతో ముగింపు

### గత వారం భారీ హెచ్చుతగ్గుల్లోనూ మార్కెట్లు పాజిటివ్ క్లోజ్

### సెన్సెక్స్-నిఫ్టీ రెండూ పైగానే స్థిరీకరణ

### ఈ వారం కూడా సూచీలు తారుమారు అయ్యే అవకాశాలు

### గ్లోబల్ సంకేతాలు, రూపాయి-డాలర్ మార్పులు కీలకం



దేశీయ షేర్ మార్కెట్లు గత వారం తీవ్రమైన ఊగిసలాటను ఎదుర్కొన్నా చివరికి లాభాల్లోనే నిలిచాయి. సెన్సెక్స్ 669.14 పాయింట్ల వృద్ధితో 85,231.92 వద్ద ముగియగా, నిఫ్టీ 158.10 పాయింట్లు చేరుకుని 26,068.15 వద్ద స్థిరపడింది. ప్రస్తుత పరిస్థితులను బట్టి రాబోయే రోజుల్లో కూడా సూచీలు చలనం చూపే అవకాశమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా సంధీలు, వాణిజ్య పరిణామాలు పెట్టుబడిదారుల భావజాలంపై ప్రభావం చూపుతున్నాయి. అందువల్ల కొత్త పెట్టుబడుల విషయంలో ఇన్వెస్టర్లు మరింత జాగ్రత్తగా అడుగులు వేయడం మంచిదని విశ్లేషకులు సూచిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్ల దిశ, విదేశీ నిధుల ప్రవాహం, ముడి చమురు రేట్లు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ, ఇతర ఆర్థిక సూచికలు ఈ వారం కూడా అత్యంత కీలకం కానున్నాయి. అమ్మకాల ఒత్తిడి పెరిగితే నిఫ్టీకి 25,700 పాయింట్ల వద్ద ప్రధాన సపోర్ట్ కనిపించవచ్చు. దానికంటే దిగువకు చేరితే 25,500 వద్ద మరో అడ్డుకట్ట ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు కొనుగోలు బలం కొనసాగితే నిఫ్టీ 26,300 నుంచి 26,500 పాయింట్ల వరకు పయనించవచ్చని అంచనాలు ఉన్నాయి.

### జాగ్రత్త సూచన

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు సహజంగానే రిస్క్‌తో కూడి ఉంటాయి. దేశ, విదేశీ పరిస్థితులు ట్రేడింగ్‌పై నేరుగా ప్రభావం చూపుతాయి. కాబట్టి ఏ నిర్ణయమైనా తీసుకునే ముందు ఆర్థిక నిపుణుల సలహాను తప్పకుండా తీసుకోవాలి. ఇక్కడ పేర్కొన్న వివరాలు విశ్లేషకుల అభిప్రాయాలు మాత్రమేబీ వీటిని ఆధారంగా పెట్టుకుని చేసే పెట్టుబడులకు పత్రిక బాధ్యత వహించదు. మార్కెట్ పల్స్ ఉద్దేశ్యం పూర్తిగా అవగాహన కల్పించడమే.

## ఈ-స్కూటర్లకు హెూండా గుడ్‌బై!

న్యూఢిల్లీ, నవంబర్ 22:యాక్టివా ఎలక్ట్రిక్ స్కూటర్‌కు హెూండా గుడ్‌బై పలుకబోతున్నదా అంటే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ఎంతో ఆర్భాటంగా దేశీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసిన జపాన్ వాహన సంస్థ హెూండా..ఈ స్కూటర్‌కు డిమాండ్ బాగానే ఉన్నప్పటికీ గడిచిన నాలుగు నెలలుగా ఉత్పత్తిని నిలిపివేసినట్టు తెలుస్తున్నది. దేశీయ ఆటోమొబైల్ తయారీదారుల సంఘం(సియామ్) తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ విషయం బట్టబయలు అయింది. ఈ ఏడాది ఆగస్టు నెల నుంచి ఇప్పటి వరకు ఉత్పత్తిని నిలిపివేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూలై వరకు ఆరు నెలలపాటు 11,168 యూనిట్ల ఎలక్ట్రిక్ యాక్టివా ఈ, క్యూసీఐ మాడళ్లను ఉత్పత్తి చేసింది. వీటిలో సగం 5,201 యూనిట్లను డీలర్లకు డెలివరీ చేసింది. విక్రయాలు ఆ స్థాయిలో లేకపోవడంతో ఉత్పత్తిని నిలిపివేసినట్టు తెలుస్తున్నది. ఈ 5,201 యూనిట్లలో 4,461 యూనిట్లు క్యూసీఐ మాడల్ కాగా, మిగతా 740 యాక్టివా ఈ మాడల్ మాత్రమే. తన బ్రాండ్ నుంచి తొలి ఈ-స్కూటర్ ఇదే కావడం విశేషం. ప్రస్తుతం హెూండా యాక్టివా ఈ స్కూటర్ ధర రూ.1.17 లక్షలు కాగా, క్యూసీ1 మాడల్ ధర రూ.90,022గా నిర్ణయించింది. సింగిల్ చార్జింగ్‌లో 102 కిలోమీటర్ల వరకు ప్రయాణించనున్నది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న ఈ స్కూటర్ల ధరల్లో ఇదే తక్కువ అయినప్పటికీ కొనుగోలుదారులు పెద్దగా ఆసక్తి చూపకపోవడం విశేషం. ప్రస్తుతం మార్కెట్లో హెూండా స్కూటర్లతోపాటు బజాజ్, టీవీఎస్, ఏథర్, ఓలా, హీరో మోటోకార్ప్‌లు పలు మాడళ్లను విక్రయిస్తున్నాయి.




## 1.07 లక్షలకు సెన్సెక్స్!

న్యూఢిల్లీ, నవంబర్ 22: దేశీయ స్టాక్ మార్కెట్లు దూసుకుపోనున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులతోపాటు దేశీయ ఇన్వెస్టర్లు భారీగా నిధులు కుమ్మరించడంతో వచ్చే ఏడాది చివరినాటికి సూచీ సెన్సెక్స్ కీలక మైలురాయిని అధిగమించనున్నదని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు అంచనావేస్తున్నాయి. 2026 డిసెంబర్ నాటికి సెన్సెక్స్ లక్ష పాయింట్లు అధిగమించి 1,07,000కి చేరుకోనున్నదని మోర్గాన్‌స్టాన్లీ తాజాగా తన అంచనాను వెల్లడించింది. గడిచిన కొన్నేండ్లుగా సూచీలు గరిష్ఠ స్థాయిలో రిటర్నులు పంచుతున్నదని, ప్రస్తుతం బలమైన దశకు చేరుకున్నదని మోర్గాన్‌స్టాన్లీ..కనిష్ఠంగా 95 వేలు తాకనున్నదని పేర్కొంది.

# బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడుల వరద

### 100 శాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తున్న కేంద్రం

### వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు



న్యూఢిల్లీ, నవంబర్ 22: బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడులకు ఇక లైన్‌క్లియర్ అయింది. గతంలో 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించిన నరేంద్ర మోదీ సర్కార్ ఇక నుంచి 100 శాతం ఎఫ్‌డీఐలకు పచ్చజెండా ఊపింది. డిసెంబర్ 1 నుంచి అదే నెల 19 వరకు 15 రోజుల పాటు సాగనున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టబోతున్నది. ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని, బీమా చట్టం(సవరణ) బిల్లు 2025 ప్రవేశపెట్టబోతున్నట్టు లోక్‌సభ బులిటెన్‌లో వెల్లడించింది. బీమా రంగ పరిమితిని పెంపొందించడంతోపాటు వృద్ధి, అభివృద్ధిని వేగవంతం చేయడం, బీమా రంగ సంస్థల వ్యాపారాన్ని మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రసంగంలో బీమా రంగంలోకి వచ్చే ఎఫ్‌డీఐల పరిమితిని 74% నుంచి 100 శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించారు.

### 82 వేల కోట్ల ఎఫ్‌డీఐలు

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్శించడంలో దేశీయ బీమా రంగం దూసుకుపోతున్నది. ఇప్పటి వరకు ఈ రంగంలోకి రూ.82 వేల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. ఎఫ్‌డీఐల పరిమితిని పెంచడం, సరళీకృత వ్యాపార విధానాలు, బీమా చట్టం-1938లో భారీ మార్పులు చేయడం కలిసొచ్చింది. బీమా చట్టం 1938ని పలుమార్లు సవరించింది. జీవిత బీమా కార్పొరేషన్ చట్టం 1956, బీమా నియంత్రణ-అభివృద్ధి ఆథార్టీ చట్టం 1999 ప్రకారం సవరించింది. ఇదే క్రమంలో దేశీయ బీమా దిగ్గజం ఎల్ఐసీ తన వ్యాపారాన్ని విస్తరించడానికి కూడా అనుమతిచ్చింది. ప్రతిపాదిత సవరణ ప్రధానంగా పాలసీదారుల ప్రయోజనాలను ప్రోత్సహించడం, వారి ఆర్థిక భద్రతను పెంపొందించడం, బీమా మార్కెట్లోకి అదనపు భాగస్వాముల ప్రవేశాన్ని సులభతరం చేయడం, తద్వారా ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పనకు దోహదపడుతుంది. ఇతర రంగాల మాదిరిగానే బీమా రంగం పలు సవాళ్లను